క్లుప్తంగా

హనుమాన్ చాలీసా పారాయణం



హనుమాన్ చాలీసా పారాయణంలో భక్తులు

దండేపల్లి: మండలంలోని మాదాపూర్ శ్రీకృష్ణ గోశాలలో శనివారం 116సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. జన్నారం మండలం పొనకల్‌కు చెందిన హనుమాన్ చాలీసా భక్త బృందంతో పాటు, స్థానిక భక్తులు పాల్గొని చాలీసా పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

బీఎంఎస్ ఫిట్ సెక్రెటరీగా బాపు



కొమ్ము బాపు

శ్రీరాంపూర్: బీఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఎస్ అండ్‌పీసీ డిపార్టుమెంట్ ఫిట్ సెక్రెటరీగా కొమ్ము బాపును ఎన్నుకున్నారు. శనివారం ఆ డిపార్టుమెంట్ కార్యాలయం వద్ద జరిగిన ఫిట్ కమిటీ సమావేశంలో ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి పాల్గొని నూతన ఫిట్ సెక్రెటరీగా బాపును ఎన్నుకున్నారు. సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ఏరియా సెక్యూరిటీ అధికారిని కలిసి ఫిట్ సెక్రెటరీని పరిచయం చేస్తూ నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచీ కార్యదర్శి రాగం రాజేందర్, నాయకులు రాజారాం, కిరణ్, గోనె రామకృష్ణ, కుమ్మరి చంద్రశేఖర్, చల్ల ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

బోదకాలు గురించి జాగ్రత్తలు తీసుకోవాలి



చిత్తాపూర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

నెన్నెల: బోదకాలు రాకుండా ఉండాలంటే దోమల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ప్రజలకు సూచించారు. చిత్తాపూర్‌లో శనివారం నిర్వహించిన ట్రాన్స్‌మిషన్ అసిస్‌మెంట్ సర్వే నంబర్-1 కార్యక్రమాన్ని సందర్శించి రక్తనమూనాల సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, ల్యాబ్‌టెక్నీషియన్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ శివజ్ఞానేశ్వర్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీ పూజిత, ఏఎన్ఎం లక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి వివేక్

రామకృష్ణాపూర్: పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం పరామర్శించారు. కుర్మపల్లిలో బైర మల్లేశ్ నానమ్మ, 16వ వార్డు నాయకులు కట్ల రమేష్ తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను మంత్రి పరామర్శించారు. అలాగే అనారోగ్యం పాలైన నాయకులు మారెపెల్లి రాజయ్య, యమహా శ్రీనివాస్‌ల ఇంటికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. నాయకులు పల్లెరాజు, రఘునాథ్ రెడ్డి, నీలం శ్రీనివాస్‌గౌడ్, గాండ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

మంచిర్యాలఅర్బన్: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు షీ టీం సభ్యులు సూచించారు. స్థానిక ఎస్సీకళాశాల బాలుర వసతిగృహంలో సైబర్‌నేరాలు, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీం సభ్యులు శ్రావన్, జ్యోతి, శ్రీలత, దివ్య, వసతిగృహ సంక్షేమాధికారి కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

కాసిపేట: స్వయం సహాయక సంఘాల ద్వారా 'గుప్పెడు పప్పు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఏపీఎం రాజ్ కుమార్ తెలిపారు. మండలంలోని దేవాపూర్‌లో శనివారం గ్రామైఖ్య సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న మురుగునీరు



లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా 63వ ప్రధాన రహదారి పక్కన డ్రెయినేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగునీరు చెరువును తలపిస్తోంది. దోమలు వృద్ధి చెంది చిరువ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ సౌకర్యం కల్పించి మురుగునీరు లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇళ్ల మధ్యనే చెత్త-కాలనీవాసుల చింత

జన్నారం: ఇళ్లమధ్యన చెత్త పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. జన్నారం మండలం పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మారం రోడ్డులోని కాలనీలో కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తలో పందులు చేరి దుర్గంధం వ్యాపింపజేస్తున్నాయి. ఈ విషయంలో గ్రామ పంచాయతీ ఈవో దృష్టి సారించి చెత్త తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



లాఠీ పోయి.. ట్యాబ్ వచ్చే



నెన్నెల: పోలీసు అంటే గుర్తుకు వచ్చేది లాఠీ, విజిల్.. కాఠిన్యానికి మరో పేరుగా మారిన లాఠీని పోలీసుల చేతుల్లో చూడగానే భయం వేసేది. కాలం మారింది. ఫ్రెండ్లీ పోలిసింగ్‌తో పాటు ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకున్న పోలీసుశాఖ వాకీ టాకీలను, ట్యాబ్‌లను చేతపట్టుకుంటున్నారు. ధర్నా, రాస్తారోకో, ప్రమాదం, ఘర్షణ వంటి ఏ ఘటన జరిగినా అక్కడి పరిస్థితులను చిత్రీకరిస్తూ కనిపిస్తున్నారు. గతంలో ఇచ్చిన ట్యాబ్‌ల సామర్థ్యం తక్కువగా ఉండటంతో వాటి స్థానంలో కొద్ది నెలల క్రితం నూతన ట్యాబ్‌లు అందుబాటులోకి తెచ్చారు.

నిలిచిన పనులు..అవస్థల్లో ప్రజలు

- ఇదీ లింగాపూర్–గుడిరేవు రోడ్డు దుస్థితి
- పట్టించుకోని అధికారులు, పాలకులు

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ నుంచి గుడిరేవు గ్రామం వరకు 2015లో రూ.కోటి వెచ్చించి సీసీ, బీటీ రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత కొన్నేళ్లకు రోడ్డు మొత్తం పాడైపోయింది. దీంతో రోడ్డు మరమ్మతులకు గాను 2023లో రూ.40లక్షలు నిధులు మంజూరయ్యాయి. మరమ్మతు పనులు ప్రారంభించి కొద్దిదూరం వరకు కంకర వేశారు.. అంతే తప్పా అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు ముందుకు సాగలేదు.. మరమ్మతు పనులు నిలిచిపోయి సుమారు రెండేళ్లు గడుస్తున్నాయి.. మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు మరీ అధ్వానంగా మారింది. గుడిరేవు, అల్లీపూర్, కళపల్లి గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రతీ రోజు ఇదే రోడ్డు గుండా మేదరిపేటకు వస్తుంటారు. ప్రస్తుతం గుడిరేవు గోదావరి ఒడ్డున పద్మల్‌పురి కాకో ఆలయంలో దండారీ ఉత్సవాలు సాగుతున్నాయి. రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో రోడ్డుగుండా ప్రయాణించడం నరకాన్ని తలపిస్తోందని పలువురు వాపోతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి లింగాపూర్ నుండి గుడిరేవు వరకు బీటీ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ధ్వంసమైన బీటీ రోడ్డు..

చాలా ఇబ్బంది అవుతుంది

రోడ్డు మొత్తం పాడైపోయింది. దీంతో ప్రయాణించడం చాలా ఇబ్బందిగా మారింది. వాహనాల టైర్లు పాడైపోతున్నాయి. రెండు, మూడేళ్లుగా ఇబ్బంది పడుతున్నాం. చీకటి పడితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోంది. రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి.

– గంగధరి తిరుపతి, గుడిరేవు

కొత్తగా ప్రతిపాదనలు..

లింగాపూర్ నుంచి గుడిరేవు వరకు గల రోడ్డు మరమ్మతు పనులు కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపేశాడు. సంబంధిత కాంట్రాక్టర్ నుంచి స్పందన లేదు. దీంతో కొత్తగా మళ్లీ ప్రతిపాదనలు చేసి పంపించాం. నిధులు మంజూరైన వెంటనే, టెండర్లు పిలిచి హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్డు ప్రాజెక్టు ద్వారా రోడ్డు నిర్మాణం చేపడుతాం.

– ఎం.డీ ముఫీకుద్దీన్ అఖీబ్, పీఆర్ ఏఈఈ

కదిలిన మున్సిపల్ అధికారులు



చెన్నూర్ బైపాస్ రోడ్డులో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

- యుద్ధ ప్రాతిపదికన బైపాస్ రోడ్డు శుభ్రం

సాక్షి ఎఫెక్ట్..

చెన్నూర్: చెన్నూర్ బైపాస్ రోడ్డు అధ్వానంగా మారి రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు, వాహనదారుల ఇబ్బందుల దృష్ట్యా 'బైపాస్ రోడ్డు అధ్వానం' అనే శీర్షికన 'సాక్షి'లో శనివారం కథనం ప్రచురితమైంది. దీంతో మున్సిపల్ అధికారులు కదిలారు. యుద్ధ ప్రాతి పదికన బై పాస్ రోడ్డులో గల ముళ్ల చెట్లు తొలగించడంతో పాటు చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



చెన్నూర్ బైపాస్ రోడ్డులో చెత్తను తొలగించి శుభ్రం చేసిన సిబ్బంది

కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



బెల్లంపల్లిరూరల్: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి డీఏవో సురేఖ



లక్సెట్టిపేట: పోస్టర్ ఆవిష్కరిస్తున్న వ్యవసాయాధికారులు

తాండూర్/బెల్లంపల్లిరూరల్/దండేపల్లి/కాసిపేట/లక్సెట్టిపేట: రైతులు కిసాన్ యాప్‌ను సద్వినియోగం చేసుకొని తద్వారా పంటను విక్రయించేలా చూడాలని జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి ఏల్చూరి సురేఖ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పత్తి పంటను సాగు చేయడమే కాకుండా, ఆ పంటను సులువుగా అమ్ముకునేందుకు కేంద్ర ప్రభుత్వం పత్తి విక్రయాల కోసం కపాస్ కిసాన్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రతీ రైతు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రైతు వివరాలు, పట్టాదారుపాస్ పుస్తకం వివరాలు, బ్యాంకు ఖాతా నంబర్, సెల్‌ఫోన్ నంబర్లను పొందుపర్చాలన్నారు. ఈ యాప్‌ను వినియోగించుకునేందుకు సెల్‌ఫోన్ నంబర్‌ను కూడా జత చేసుకోవాలని, ఓటీపీ వచ్చే సెల్‌నంబర్‌ను వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద సరి చేయించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు. తాండూర్, బెల్లంపల్లి, దండేపల్లి, కాసిపేట, లక్సెట్టిపేట మండలాల్లో వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో తాండూర్‌లో మండల వ్యవసాయాధికారి సుష్మ, వ్యవసాయ విస్తీర్ణాధికారులు శంకర్, వెంకటేశ్, ధనలక్ష్మి, లక్సెట్టిపేటలో జిల్లా వ్యవసాయ సంచాలకులు కృష్ణ, మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్, కాసిపేటలో మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, బెల్లంపల్లిలో ఏడీఏ రాజానరేందర్, మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌కుమార్, దండేపల్లిలో ఏడీఏ కృష్ణ, ఏవో అంజిత్‌కుమార్, ఏఈవోలు అఖిల్, అర్చన, రైతులు పాల్గొన్నారు.

జన సమితి పట్టణాధ్యక్షుడిగా సమ్ము రాజయ్య

శ్రీరాంపూర్: తెలంగాణ జన సమితి మంచిర్యాల కార్పొరేషన్ పట్టణ అధ్యక్షుడిగా నస్పూర్ ప్రాంతానికి చెందిన సమ్ము రాజయ్యను ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ బీ. బాబన్న మంచిర్యాల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, సభ్యులు రాజన్న, నాయకులు ప్రసాద్‌యాదవ్, బోగ మల్లేశ్‌లు పాల్గొన్నారు.



నియామకపత్రం ఇస్తున్న నాయకులు

రైతుల శ్రమదానం



పెద్ద చెరువు కాలువలో పూడిక తీస్తున్న రైతులు

నెన్నెల: మండల కేంద్రంలోని పెద్ద చెరువు వెనుకాల వరి పొలాలకు వెళ్లే కాలువ పిచ్చిమొక్కలతో నిండడంతో శనివారం రైతులంతా కలిసి శ్రమదానం చేశారు. కాలువలో ఉన్న పిచ్చిమొక్కలను, పూడికను తొలగించి నీళ్లు పారేలా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పెద్ద చెరువు ఆయకట్టు సుమారు 500ఎకరాల వరకు ఉందని, అధికారులు స్పందించి కాలువలకు మరమ్మతు చేయాలని కోరారు. పొట్టదశలో ఉన్న వరికి నీరందక చేతికొచ్చిన పంట చేజారిపోయే పరిస్థితి ఉందని, తక్షణమే కాలువల ద్వారా నీరు పారేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. శ్రమదానం చేసిన వారిలో రైతులు లింగం మహేశ్, పల్ల అంజి, గుజ్జుల పోశం, రాజేష్ తదితరులు ఉన్నారు.



నర్సింగపూర్‌లో దండారీ సంబరాలు

జన్నారం: దండారీ సంబురాల్లో భాగంగా శనివారం జన్నారం మండలం వెంకటపూర్ గ్రామ పంచాయతీ నర్సింగపూర్‌లో ఉత్సవాలు నిర్వహించారు. ఇతర ప్రాంతాలకు చెందిన ఆదివాసీ గిరిజనులను ఈ గ్రామానికి పిలిపించుకొని ఉత్సవాలు జరుపుకున్నారు. ఆదివాసీ పెద్దలు ప్రత్యేక పూజలు జరిపారు. గుస్సాడి నృత్యాలు ఆకట్టుకున్నాయి.

బీసీ బంద్ సక్సెస్

- వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యాసంస్థలు మూసివేత
- రోడ్లపై నిరసన వ్యక్తం చేసిన నాయకులు, కార్యకర్తలు



బెల్లంపల్లి: బెల్లంపల్లి బజారు ఏరియా నిర్మానుష్యం



దండేపల్లి: మేదరిపేట బంద్‌లో కాంగ్రెస్ నాయకులు



కోటపల్లి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

సాక్షి నెట్‌వర్క్: బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం బీసీ జేఏసీ శనివారం ఇచ్చిన తెలంగాణ రాష్ట్రబంద్ జిల్లా వ్యాప్తంగా దిగ్విజయంగా జరిగింది. వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యా సంస్థలు, హోటళ్లు, పాన్‌టేలాలు, టీస్టాల్స్, చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు, ఆటో రిక్షాలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించకపోవడంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. రాజకీయ, బీసీ, కుల సంఘాల నాయకులు అంతర్గత ప్రధాన రహదారులపై నిరసనలు తెలిపారు. చెన్నూర్, రామకృష్ణాపూర్, భీమారంలో మోటర్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్రబంద్ విజయవంతం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల శ్రేణులు తెలవారు జాము 6గంటలకు రోడ్డెక్కి ప్రచారం సాగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శ్రీరాంపూర్‌లో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గనులపై కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులను మెమోరాండం సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రామకృష్ణాపూర్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మిట్టపెల్లి శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య, బెల్లంపల్లిలో సూరిబాబు, ఎం.మల్లయ్య, దావ రమేశ్, మునిమంద రమేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ, హాజీపూర్‌లో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, చెన్నూర్‌లో బీసీ సంఘాల నాయకులు సిద్ది రమేశ్ యాదవ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సాధనబోయిన కృష్ణ, మానిసెట్టి శ్రీనివాస్, జాడి తిరుపతి, నవాజ్, కొండపాక చారి, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భీమారం: ర్యాలీలో పాల్గొన్న నాయకులు



లక్సెట్టిపేట: అంబేడ్కర్ చౌక్ వద్ద రాస్తారోకో



చెన్నూర్: మోటర్ సైకిల్ ర్యాలీ



జన్నారం: మాట్లాడుతున్న నాయకులు



వేమనపల్లి: దుకాణాలు మూసివేస్తున్న నాయకులు



రాపల్లి ప్రభుత్వ పాఠశాల బంద్ చేయిస్తూ...



శ్రీరాంపూర్: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



రామకృష్ణాపూర్‌లో బైక్ ర్యాలీ



నెన్నెలలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తాండూర్: బంద్‌కు మద్దతుగా నినాదాలు



కొండపూర్ యాపలో రాస్తారోకో

యువకులకు వాలీబాల్ కిట్లు అందజేత

కాసిపేట: మండలంలోని పెద్దనపల్లి గ్రామపంచాయతీ నాయకపుగూడలో శనివారం యువకులకు యువజన కాంగ్రెస్ డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణ చేతుల మీదుగా వాలీబాల్ కిట్లు అందజేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెండె నవీన్ కుమార్, ఇనుముల రవి, లవుడం మహేశ్, పోమని రాజం, ఎల్లయ్య, రాజు, యువకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

వేమనపల్లి: మండలంలోని యువత క్రీడల్లో రాణించాలని హెడ్ కానిస్టేబుల్ ఎబినైజర్ అన్నారు. రూరల్ సీఐ బన్సిలాల్, ఇన్‌చార్జి ఎస్సై శ్యాంపటేల్ ఆధ్వర్యంలో నీల్వాయికి చెందిన యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. మాదకద్రవ్యాలు, గేమింగ్ యాప, రవాణా, పోలీస్ నూతన చట్టాలపై వివరించారు.